ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 29-10-2025 సంపుటి : 1 సంచిక :132 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రాజ్యాంగ విరుద్ధమైనా.. 'మళ్లీ నేనే!'



'మూడోసారి పోటీ చేయడం నాకు ఇష్టమే. నా వద్ద అత్యుత్తమ నెంబర్లు ఉన్నాయి"

"ఇంకా ఆ విషయంపై నిజంగా ఆలోచించలేదు"

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్(79) తన మనసులోని మాట బయటపెట్టారా?. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ పడాలనుకుంటున్నారా?. జపాన్ పర్యటనకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యల అంతర్యం అదేనంటూ చర్చ నడుస్తోంది ఇప్పుడు. మిగతా 2లో

## ఫ్లుటోనియం ఒప్పందం రద్దు

2016 లో ఒబామా హయాంలోనే ఈ ఒప్పందం నిలిపివేసిన పుతిన్

తాజాగా ఈ ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేస్తూ సంతకం

ఉక్రెయిన్ తో యుద్ధం విషయంలో పుతిన్ పై ట్రంప్ ఆగ్రహం



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ గట్టి షాకిచ్చారు. ఉక్రెయిన్ తో యుద్ధాన్ని ఆపేయాలన్న తన సూచనను పెడచెవిన పెట్టాడని పుతిన్ పై ట్రంప్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్నారు. ఈ క్రమంలోనే అమెరికాతో గతంలో రష్యా కుదుర్చుకున్న ఫ్లుటోనియం మిగతా 2లో

## 'కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది'




- కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరేశ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.
- రాష్ట్రంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యంతో నేరాలు పెరుతున్నాయని అన్నారు.
- కర్నూలు బస్సు ప్రమాదం వెనుక కూడా మద్యమే కారణం. వైఎస్ జగన్ యాభై ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించారు.

కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఆరేశ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో విచ్చలవిడిగా మిగతా 2లో

## డిజిటల్ అరెస్ట్.. పౌరులపాలిట పెనుముప్పు



- వేగంగా అందుబాటులోకి వస్తున్న సాంకేతికత పోలీసింగ్ రూపురేఖల్నే మార్చివేస్తోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు
- ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ నేరాలు పౌరులకు అత్యంత ప్రమాదకరమైనవిగా తయారయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మిగతా 2లో

విజయవాడ, విశాఖ, తిరుపతిలను ఐకానిక్ స్టేషన్లుగా తీర్చిదిద్దాలని సూచన

ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, రామాయపట్నం వంటి పోర్టులకు తప్పనిసరిగా రైల్వే అనుసంధానం కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఉత్పత్తుల రవాణాను సులభతరం చేసేందుకు, లాజిస్టిక్స్ రంగాన్ని బలోపేతం చేసేందుకు రైలు రవాణా కారిడార్లే కీలకమని ఆయన స్పష్టం చేశారు.

సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఆయన కూలంకషంగా చర్చించారు.

రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్వే కారిడార్ల ప్రతిపాదనలపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా చర్చించారు.

హైదరాబాద్-బెంగళూరు, అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై మార్గాల్లో ఈ ప్రాజెక్టులను చేపట్టాలని సూచించారు.

## గత ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా

# జిల్లాల విభజన

రాష్ట్రంలో ఐకానిక్ రైల్వే స్టేషన్లు

రాష్ట్రాన్ని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

హైస్పీడ్ రైల్వే కారిడార్లపై ప్రత్యేక దృష్టి

నూతన పోర్టులకు తప్పనిసరిగా రైల్వే కనెక్టివిటీ ఉండాలి

అమరావతి, గన్నవరంలో కొత్త రైల్వే కోచింగ్ టెర్మినళ్లకు ఆమోదం

రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను 'ఐకానిక్ స్టేషన్లు'గా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నూతన రాజధాని అమరావతిలో నిర్మించే రైల్వే స్టేషన్‌ను కూడా వినూత్న డిజైన్‌తో నిర్మించాలన్నారు.



ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కీలకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. కాకినాడ, విశాఖ పోర్టులతో పాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న మూలపేట, మిగతా 2లో

## రైతులు నష్టపోతే

# ఆదుకుంటాం

సాయంత్రం 5 తర్వాత అన్నీ క్లోజ్

మొంథా తుఫాను కారణంగా రైతులు నష్టపోతే వారిని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, కింది స్థాయి సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు.



మొంథా తుఫాను కారణంగా రైతులు నష్టపోతే వారిని ఆదుకుంటామని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, కింది స్థాయి సిబ్బందిని ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు.రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. అయితే రైతులెవరూ ఆందోళన చెందవద్దని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను ముందస్తు ప్రణాళికతో మిగతా 2లో

## ఇది గత ఏడాదిన్నరగా

# సాగుతున్న వ్యవహారమే!

సూటి ప్రశ్నలకు సమాధానాలు ఉండవా?

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఒక స్పష్టమైన తేడా ఉంది.

చంద్రబాబు దాదాపు రోజు ఎక్కడో చోట ఉపన్యాసం ఇస్తుంటారు.



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి మిగతా 2లో

## బ్రాండిక్స్ సంస్థను

# ఆదుకునే చర్యలు తీసుకుంటాం

మొంథా తుఫానుపై ఎప్పటికప్పుడు సమీక్ష

అవసరం అయితే ఆర్మీని దించుతాం..

మొంథా తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురుస్తున్నాయి.

ఇప్పటికే ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహాయక చర్యలను చేపట్టింది.




## పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలి



- 'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.
- పత్తి తేమ శాతం 20 వరకు ఉన్నప్పటికీ కొనుగోలు చేయాలని తాము కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్ కు విజ్ఞప్తి చేశామన్నారు.

'మొంథా' తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి మిగతా 2లో

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ముఖ్య నేత హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ )కన్నుమూశారు.

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం ఉంచారు.

ఈ విషయం తెలియగానే పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఇతర రాజకీయ ప్రముఖులు ఆయన నివాసానికి చేరుకుని సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్నారు.

## హరీశ్ రావు తండ్రి తన్నీరు

# సత్యనారాయణ కన్నుమూత

కారును పోలిన గుర్తులు కాంగ్రెస్ వ్యూహమే: హరీశ్ రావు

హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం..

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వేకువజామున కన్నుమూశారు. ఆయన మృతితో హరీశ్ రావు కుటుంబంలో, బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి.



**మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ , మాజీ మంత్రి కేటీఆర్ , బీఆర్ఎస్ ముఖ్య నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. అయితే, హైదరాబాద్ కోకాపేట్‌లోని హరీశ్‌రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్‌లో సత్యనారాయణ పార్థివ దేహాన్ని సందర్శనార్థం ఉంచారు.**

సత్యనారాయణ పార్థివదేహాన్ని హైదరాబాద్‌లోని ఆయన నివాసమైన క్రిన్స్ విల్లాస్‌లో కుటుంబ సభ్యులు, మిగతా 2లో

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు



- రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్
- కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య
- ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా 2లో

# “బొజ్జల మార్క్”తో ధర్మకర్తల మండలిలోకి వాకచర్ల గుర్రప్పశెట్టి - కాసరం రమేష్

**- నాడు తండ్రితో నేడు తనయుడి తో చరిత్ర పునరావృతం**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 28, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలిలో సభ్యుడిగా వాకచర్ల గుర్రప్పశెట్టి నియామకం స్థానిక రాజకీయ వర్గాల్లో విశేష చర్చనీయాంశమైంది. ఇది కేవలం నియామకం మాత్రమే కాకుండా, “బొజ్జల” కుటుంబముతో వాకచర్ల కుటుంబం సుదీర్ఘ రాజకీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. 2015లో కీర్తిశేషులు, మాజీ మంత్రి మాన్యశ్రీ బొజ్జల గోపాలకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో గుర్రప్పశెట్టి ధర్మకర్తల మండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. దశాబ్దం తరువాత, 2025లో, ఆయన తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అదే బాధ్యతలు మళ్లీ చేపట్టడం విశేషం. గుర్రప్పశెట్టి తెలుగు దేశం పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రారంభించి తెలుగు యువత అధ్యక్షుడు, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి, పట్టణ అధ్యక్షుడు, రిపబ్లిక్ క్లబ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు వంటి పలు హోదాల్లో సేవలందించారు. ఆయన పార్టీ పట్ల ఉన్న అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగానే ఈ అరుదైన గౌరవం లభించిందని స్థానిక నేతలు



అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్ మాట్లాడుతూ నాడు తండ్రి బొజ్జల గోపాలకృష్ణరెడ్డి అవకాశం ఇచ్చారు. నేడు ఆయన తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి అదే బాధ్యతలు అప్పగించడం వాకచర్ల కుటుంబానికి అరుదైన గౌరవం. ఇది ‘బొజ్జల మార్క్’ నమ్మకానికి నిదర్శనం” అని పేర్కొన్నారు

# ముఖ్యమంత్రిపై తప్పుడు ఆరోపణలు చేయొద్దు

**- శంకర్ నాయక్‌ను హెచ్చరించిన గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం. సుబ్బయ్య**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 28, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**




మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ ఇటీవల మదనపల్లెలో చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యుడు ఎం. సుబ్బయ్య తీవ్రంగా స్పందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండనీయమని ఆయన పేర్కొన్నారు.విదేశీ పర్యటనలో భాగంగా, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రపంచస్థాయి సంస్థలు ముఖ్యంగా గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలతో పెట్టుబడులపై చర్చలు జరుపుతున్నారని గుర్తు చేశారు. “రాష్ట్ర అభివృద్ధి కోసం అధికారిక పర్యటనలకు వెళ్లిన నేతలపై తప్పుడు ఆరోపణలు చేయడం తగదు. మూడు సంవత్సరాలు ఎస్టీ కమిషన్ సభ్యుడిగా పనిచేసిన వ్యక్తి నుండి ఇలాంటి వ్యాఖ్యలు రావడం విచారకరం. శంకర్ నాయక్ మాటలు జాగ్రత్తగా మాట్లాడాలి. మా ముఖ్యమంత్రి లేదా మా పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది,” అని ఎం. సుబ్బయ్య హెచ్చరించారు

# “ మొంథా తుఫాను “ పట్ల అప్రమత్తంగా ఉండండి

**- మండల మాజీ పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు**

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : మునిరత్నం**



శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, తొట్టంబేడు మండల పరిధిలోని గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని రైతులు మొంథా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, పొలాల దగ్గరికి, కరెంటు ట్రాన్స్ఫర్ల దగ్గరకు , చెట్ల కిందకు వెళ్లకుండా ఉండాలని, అలాగే తొట్టంబేడు మండలంలో తెలుగు గంగ కాలవలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండడంతో విద్యార్థినీ , విద్యార్థుల తల్లిదండ్రులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాహన దారులు జాగ్రత్తగా ఉండాలని, సచివాలయంలోని అధికారులందరూ సమస్యలు ఎక్కడ ఉన్న మండల రెవెన్యూ ఆఫీసర్ వారికి, మండల ప్రజా పరిషత్ అధికారులకు తెలియజేయాలని, గ్రామాలలో ఉండేటటువంటి నాయకులు , మండల నాయకులకు గ్రామాలలో జరిగే సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని,మండల మాజీ అధ్యక్షులు , టిడిపి సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడు కోరారు.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదేశాలతో తెదేపా నాయకుల పర్యటన

**- ముళ్లపూడి ఎస్టీ సెంటర్‌లో తుఫాను చర్యలు**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 28,గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**



మొంథా తుఫాను ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మండలంలోని ముళ్లపూడి ఎస్టీ సెంటర్ పరిధిలో అధికారులు మరియు తెదేపా నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయనాయుడు, యూనిట్ ఇంచార్జ్ బత్తయ్య, తహశీల్దారు జనార్ధన్ రాజు, డి.టి. అనిల్, యం.పి.డీ.ఓ, ఇరిగేషన్ ఎ.ఇ తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ, తుఫాను కారణంగా ఈదుల కాలువలో నీటి ప్రవాహం అధికంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముందస్తు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఎదురైన వెంటనే పార్టీ నాయకులకు తెలియజేయాలని, తద్వారా అధికారులు వేగంగా స్పందించే అవకాశం ఉంటుందని వారు సూచించారు.

# ముళ్లపూడి, దొమ్మరపాలెం ప్రాంతాల్లో వాగులు పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**- తుఫాన్‌పై ప్రజలకు సూచనలు**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 28, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**



మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా శ్రీకాళహస్తి మండలంలో ముందస్తు చర్యల పరిశీలనలో భాగంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం
పర్యటించారు.ముళ్ళపూడి ఎస్టీ కాలనీ, దొమ్మరపాలెంకాసారం రోడ్డులోని వాగు పరిసరాలను ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దు. తుఫాన్ తీవ్రత పెరిగితే అధికారులు సూచించిన వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలి. అక్కడ అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది,అని తెలిపారు.అలాగే, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే స్థానిక అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. అధికారులు తుఫాన్ పర్యవేక్షణలో సిద్ధంగా ఉన్నారని, ప్రజల భద్రతే ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు.

# తుఫాన్ బాధితులకు అండగా శ్రీకాళహస్తి ఆలయ నూతన చైర్మన్ కొట్టె సాయి !





**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తిలోని లోబావి ప్రాంతం నందు గిరిజన కాలనీ ప్రజలు నివసిస్తున్నారు. అక్కడ ప్రజలు మంథా తుఫాన్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న సమాచారంతో శ్రీకాళహస్తిశ్వర దేవస్థానం ఆలయ ధర్మకర్త మండలి నూతన అధ్యక్షులు కొట్టె సాయి ప్రసాద్, జనసేన నాయకులతో అక్కడకు చేరుకున్నారు. అక్కడ నివసించే ప్రజలు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితుల వారివి. కావున అక్కడున్న కుటుంబాలకు జనసేన పార్టీ తరపున తాత్కాలిక అండగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అక్కడ ప్రజలతో మమేకమవుతూ ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని, త్వరలోనే వారికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తో పాటు, జనసేన నాయకులు గరికపాటి చంద్ర, ఇర్ల చిరంజీవి, లీలా, మోహన్, సాంబ, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

# అనిల్ అంబానీ కుటుంబంతో శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : మునిరత్నం**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి మంగళవారం నాడు ప్రముఖ వ్యాపారవేత్త అయిన అనిల్ అంబానీ తనయుడు జై అనుముల అంబానీ సతీసమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి రావడం జరిగినది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి నూతన అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా వెళ్లి, సాదరంగా ఆ దంపతులను ప్రత్యేక దర్శనానికి ఏర్పాటు చేయడం జరిగినది. దర్శనం అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో అంబానీ దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించగా, అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా వాయు లింగేశ్వరుని తీర్థప్రసాదాలు, చిత్రపటం మరియు శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గాదేపాకుల గోపి , దేవస్థానం ఏ.ఈ.ఓ మోహన్, అలాగే ఆలయ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అవధూత శ్రీ శివ శంకర్ వేణుగోపాల స్వామివారి 48వ ఆరాధన మహోత్సవం ఘనంగా

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

గరికిపాటి రమేష్ బాబు, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవధూత శ్రీ శివ శంకర్ వేణుగోపాల స్వామివారి 48వ ఆరాధన మహోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని భరద్వాజ తీర్థం (లోబావి) వద్ద స్వామివారి సమాధి ప్రాంగణంలో భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అదేవిదంగా శ్రీ సత్యవ్రత భాస్కర్ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మరియు వారి సతీమణి అయిన శ్రీకాళహస్తి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు కోలా విశాలాక్షి కూడ పాల్గొన్నారు. ఈ ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో గరికిపాటి చంద్ర, శ్రీపురం సుధాకర్ మరియు అభిమానులు పెద్దాయెత్తున పాల్గొన్నారు.



# తుఫాన్ బాధితులకు నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : మునిరత్నం**



మొంథా తుఫాన్ కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను ఆదుకునే లక్ష్యంతో, నవభారత్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని లోతట్టు ప్రాంతం భరద్వాజ తీర్థం పక్కన ఉన్న ఎస్టీ కాలనీలో ఈ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ యువజన సంఘం అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, సభ్యులు న్యాయవాది రాజేశ్వరరావు, చిన్నబ్బా తదితరులు పాల్గొని బాధితులకు భోజనాన్ని అందించారు. ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

## మున్సిపాలిటీ పరిధిలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన : మున్సిపల్ కమిషనర్ పి. కృష్ణమోహన్ రెడ్డి





**కనిగిరి : గాయత్రి వార్తలు:** పట్టణంలో పారిశుధ్యం, నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన జగనన్న కాలనీ, బొగ్గులగొంది, శివనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మునిసిపల్ కమీషనర్ పర్యటించారు. శివనగర్ కాలనీ సమీపంలో గల నాగుల చెరువుని సందర్శించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో తుఫాన్ కారణంగా ఇబ్బంది లేకుండా 25 మందిని తరలించారు. ఈ సందర్భంగా అల్పాహారాన్ని అందించారు. వారికి అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నారు. అంతేకాకుండా పట్టణంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తిన వెంటనే మున్సిపల్ అధికారులకు తెలియపరిస్తే సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

## తుఫాన్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మునిసిపల్ కమిషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి



**కనిగిరి : గాయత్రి వార్తలు:** మొంథా తుఫాన్ దృష్ట్యా పట్టణ ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ శ్రీ పి.కృష్ణ మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాత్రి వేళల్లో ఎవ్వరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితుల కోసం చార్జింగ్ లైట్లు, కొవ్వొత్తులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు, విద్యుత్ బోర్డు ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.పట్టణంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన పక్షంలో వెంటనే స్పందించేందుకు మునిసిపల్ మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలు మునిసిపల్ కాల్ సెంటర్ లేదా హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని తెలిపారు ( 9700727807/ 7893114370). మునిసిపల్ కార్యాలయం మరియు సచివాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు.లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివెళ్లవచ్చని కమిషనర్ తెలిపారు.

## తుఫాన్ పునరావాస కేంద్రంను సందర్శించిన మున్సిపాలిటీ చైర్మన్,




**కనిగిరి : గాయత్రి వార్తలు:** తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తుఫాన్ బాధితుల కోసం కనిగిరి పి ఎం శ్రీ జెడ్ పి పి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంను మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మంగళవారం సందర్శించారు. పునరావాస కేంద్రంలో తుఫాన్ బాధితులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, వైద్యసేవలు, మరియు నివాస సదుపాయాలను ఆయన పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి శాసన సభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి, అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ అన్ని విభాగాలు పనిచేస్తున్నాయని అన్నారు.ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు చేపట్టాం అని తెలిపారు.సహాయక చర్యల్లో పాల్గొని సేవలను అందిస్తున్న వారిని ఆయన అభినందించారు.అనంతరం పునరావాస కేంద్రంలో ఉన్నవారికి భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి,గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నిలువ ఉన్న వర్షపు నీరును అధికారులతో కలిసి తొలగిస్తున్న టిడిపి నేతలు



**కనిగిరి : గాయత్రి వార్తలు:** తుఫాన్ కారణంగా పట్టణంలోని శంఖవరం లో వర్షాల కారణంగా రహదారి మీద వర్షపు నీరు ఆగిపోవడంతో కనిగిరి శాసనసభ్యులు ఆదేశాల మేరకు టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ప్రొక్లైన్ సహాయంతో రహదారిపై నిలువ ఉన్న నీటిని తొలగించడం తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా సరే సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియపరచాలని ఆయన అన్నారు. తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్ ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు

# రైతులకు పంట నష్టపోకుండా యాజమాన్య పద్ధతులను వివరిస్తున్న వ్యవసాయ అధికారి : షేక్ జైనులాబ్దీన్





**- అధిక వర్షాలకు పంటలు నష్ట పోకుండా పాటించవలసిన యాజమాన్య పద్ధతులు**

**కనిగిరి :గాయత్రి వార్తలు:** తేదీ 28 న కనిగిరి మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి,పునుగోడు,తాళ్లూరు గ్రామాలలో సాగు చేసిన వరి,కంది పంటలను మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావం వలన ప్రస్తుతం సాగులో ఉన్న వరి ,కంది పంటలు నష్టపోకుండా రైతులు చేపట్టవలసిన జాగ్రత్తలు తెలియజేశారు.ముందుగా ప్రస్తుతం " వరి " పెరుగుదల దశలో ఉన్నందున పొలం లో నిలిచిన నీటిని బయటకు పంపి,ఎకరానికి 30కిలోల యూరియా మరియు 15కిలోల పొటాష్ ఎరువులను పై పాటుగా వేసుకోవాలని తెలిపారు.అదే విధంగా చలి వాతావరణం " అగ్గితెగులు " రావటానికి అనుకూలంగా ఉంటుంది కాబట్టి, తెగులు కనపడిన వెంటనే నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లేదా కాసుగామైసిన్ 2మీ. లీ లేదా ఫ్యూజీవన్ 2 మీ. లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.అదేవిధంగా " కంది "లో వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు పొలం నుండి నీరు తీసివేయాలి.వర్షాలు తగ్గిన వెంటనే "పొటాషియం నైట్రేట్ 2 కేజీలు" ఒక ఎకరానికి మందును పిచికారి చేయాలని తెలిపారు. అధిక తేమ వలన ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున , నివారణకు 1గ్రాము కార్బెండిజం ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొని తెగులు నివారించుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ నాయకులు,రైతులు మరియు గ్రామ వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొంథా తుపాను ప్రభావం ఉద్ధృతం పెరగటంతో సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్న : జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు,ఐపీఎస్.

**- మొంథా తుపాను సంబంధించి సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సమాచారం,**

**- రూమర్లు లేదా భయాందోళన కలిగించే పోస్టులు పెట్టరాదని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అన్నారు.**



**ఒంగోలు :గాయత్రి వార్తలు:** ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా సరే తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేసిన లేదా ఫార్వర్డ్ చేసిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుంది. ఆయన అన్నారు.మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో నెలకొన్న విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రకాశం జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ప్రజలకు భద్రత కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, స్పష్టం చేశారు. ఆరు మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించటం జరిగింది.మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా సముద్ర తీర ప్రాంత మండలాలు సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, కొత్తపట్నం, ఒంగోలు మండలాలకు ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, నాగులుప్పలపాడు మండలాలకు దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ లను ఇంచార్జి గా నియమించటం జరిగింది. అదే విధంగా స్పెషల్ పార్టీ, హెూమ్ గార్డ్స్ సిబ్బంది 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 27 ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని కేటాయించటం జరిగింది. ఆయన తెలియజేశారు

**తుపాను నేపథ్యంలో ప్రజలకు జిల్లా ఎస్పీ పలు సూచనలు**

భారీ వర్షాలు కురుస్తున్నందున, అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు బయటకు రాకూడదు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి.వాగులు, కాలువలు, చప్టాలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. ఎవరు కూడా వాటిని దాటే ప్రయత్నం చేయకూడదు. నీటి ప్రవాహం తగ్గే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి.బలమైన ఈదురు గాలుల కారణంగా పాత లేదా శిథిలావస్థలో ఉన్న భవనాలు, పెద్ద చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలిపోయే ప్రమాదం ఉంది. వాటి కింద తలదాచుకోవడం లేదా వాటి దగ్గర నిలబడటం చేయకూడదు.మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదు. మీ పడవలను మరియు వలలను తీరానికి దూరంగా సురక్షిత ప్రాంతాల్లో ఉంచుకోవాలి. ఉధృతంగా ప్రవహించే నదులు, వాగులు, వంకల ప్రాంతాల్లో ఈత కొట్టడం, చేపలు పట్టడం వంటి పనులకు ఎవరూ వెళ్లరాదన్నారు. సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను పాటించి, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షిత ప్రదేశాలకు లేదా తుఫాన్ షెల్టర్ కేంద్రాలకు వెళ్ళవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దు, వాటికి దూరంగా ఉండండి. వాటిలో విద్యుత్ ప్రవాహం ఉండే అవకాశం ఉంది. విద్యుత్ సరఫరాలో ఏదైనా సమస్య ఉంటే, వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు లేదా కంట్రోల్ రూమ్ కు తెలియచేయాలి.ప్రజలు చెట్ల కింద ఉండరాదని, అ సమయంలో పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉంది. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

# తుఫాను పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్.




**చీమకుర్తి గాయత్రి వార్తలు:** మద్దిపాడులి మండల కేంద్రంతో పాటు మండలంలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాసు కేంద్రాలను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్‌లి మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విధాలుగా చర్యలు చేపట్టామని ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని కావున మీరు ఆధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. కేంద్రంలో ఉన్న బాధితులకు అరటికాయలు యాపిల్ కాయలు పంపిణీ చేశారు.వీరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి ఎంపీడీవో జ్యోతి తహసిల్దార్ ఆదిలక్ష్మి ఆంధ్రప్రదేశ్ పొగాకు ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్ మండల జయంతి బాబు ,మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.